# అచల గురుస్తోత్ర దండకము

ఓ అచల గురుదేవాయ పరిపూర్ణస్వరూపాయ చిత్ రహిత భావాయ పరబ్రహ్మ నిష్కామ సర్వేంద్రియాతీత సంసార తాపత్రయాభంగ నిస్సంగ నిర్మోహా నిష్కర్మ నిత్యాత్మ భక్తాంబుజ వ్రాత మార్తాండ సర్వప్రభూతాంతరాత్మా॥ చిదాత్మా! పరాత్మా! పరంజ్యోతిరూపాపరేశా పరంధామా! సద్రూపచిద్రూప లక్షావిలక్షాక్ష రాండాండ పిండాండ బ్రహ్మాండ భాండోదరా! సర్వ సంపూర్ణ సర్వజ్ఞ సర్వేశ సర్వోత్తమా! సత్య సంకల్ప సద్వేద వేదాంత సిద్ధాంత శ్రీ శౌనకాగస్త్య కౌండిన్య మైత్రేయ వాశిష్ట వాల్మీక కణ్వాత్రి గార్గేయ శ్రీనారద వ్యాస శ్రీ వత్స మార్కండ మాండవ్య శ్యాండిల్య నానామునిస్తోమహృత్పద్మ సంధాన రూపా! నిరాకార నిర్వేద్య నీరంధ్ర నిర్బంధ నిర్ముక్త నిష్కార్య మానావ మానవిహీనాత్మత ద్భూతపంచ ప్రపంచాది శూన్యాభవన్నాశా! భవదివ్యరూపం బవాచ్యం బవేద్యం బసాధ్యం బచోద్యం బబేధ్యం బబాధ్యం బబోధ్యం బవిశ్వం బరూపం బనంతం బచింత్యం బవర్గం బనాకారమాద్యాంత రహితమ్మై యొప్పు నీ రూపు బ్రహ్మాది దేవేంద్ర బృందారకుల్ గూడ కీర్తింపలేరయ్య నీ మూర్తి కీర్తింపమే మెంతవారం భవద్ది వ్యమౌసత్ కృపాకటాక్ష మున్జేసి నీస్వస్వరూపంబ నాస్వస్వ రూపంబుగా గంటి మేల్కొంటి పంచదశీ స్వప్నా భవిష్యాది భ్రాంతుల్ సమస్తంబు నన్ బాసిపోనయ్యే షోడశీ రహితమ్మై ద్వాదశీ బ్రహ్మమై పరిపూర్ణ బ్రహ్మమై పరమ సత్యంబై నే వెళనున్ నొక్కరీతిగన్ నిర్గుణ రహితమ్మై నిజపరంబందునే కంబుగా నుండు నీ బట్టబయలందునే భ్రాంతి యున్ లేదు. నిజగురు కరుణతో నాస్వస్వరూపంబు పూర్ణాచలంబ వుటనే గంటి నా కల్మషాల్ బారె నా శంకయున్ దీరె నా భ్రాంతి యున్ పోయె నా యిష్టమొప్పారె నానోము ప్రాప్తించె నా జన్మ మీడేరె పూర్ణ గురుబోధతో పూర్ణమ్మునే గంటి నా సంశయము లన్నియు సమసిపోయెన్ ఇలను భాస్కరున్డు దయించ చీకటీ లేనట్లు ఆలాగు నీ బోధతో నేను ధన్యుండనైతి నీ ధన్యత్వమున్ గంటిసుంతైన నాకున్కొరంతేమియున్లేదు. శ్రీఅచలగురు దేవాయ మద్గురు దేవాయపూర్ణగురుదేవాయనమస్తేనమస్తేనమో నమః!!